## గ్రామ సచివాలయ సంక్షేమ, విద్యా సహాయకుల సమస్యలు పరిష్కరించండి

- ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు విన్నవించిన ఏపీ డబ్ల్యూఈఈఏ



మంత్రి పయ్యావుల కేశవ్‌కు వినతిపత్రం అందిస్తున్న గ్రామ సచివాలయ సంక్షేమ, ఎడ్యుకేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

గ్రామ సచివాలయ సంక్షేమ, విద్యా సహాయకుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఆంధ్రప్రదేశ్ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏపీ డబ్ల్యూఈఈఏ) నాయకులు విన్నవించారు. నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన ప్రజా దర్బార్‌లో మంత్రిను కలిసిన అసోసియేషన్ గౌరవాధ్యక్షులు అల్లపరెడ్డి సాయినాథరెడ్డి, మాసినేని శ్రీపతి ఈమేరకు అసోసియేషన్ స్థానిక బాధ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో ముఖ్యంగా పేదరిక నిర్మూలన, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో గతంలో రాష్ట్రానికి జాతీయ, అంతర్జాతీయస్థాయిలో అవార్డులు రావడంతో సంక్షేమ, విద్యా సహాయకులు కీలకపాత్ర పోషించారన్నారు. సంక్షేమ, విద్యాశాఖల్లో జూనియర్ అసిస్టెంట్ పైస్థాయి పదోన్నతులు కల్పించాలన్నారు. కేటగిరి-1 పరీక్ష ఉత్తీర్ణులైన తమకు సంక్షేమ, విద్యా కార్యదరి ్శగా మార్చాలని, అటెండెన్స్ విధానం మార్చి ఇతర ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ఫేషియల్ అటెండెన్స్ యాప్‌లో హాజరువేసే అవకాశం కల్పించాలని, ఉన్నత చదువులు చదివిన వారికి పాఠశాల్లో స్టాఫ్, పిల్లలు వాడే మరుగుదొడ్ల ఫోటోలు తీసే బాధ్యతను తొలగించాలన్నారు. సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ సమయాన్ని ఉదయం 6 గంటలకే కాకుండా 8 గంటలకు సవరించాలని, ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించేలా చూడాలని, విధి నిర్వహణలో మల్టిపుల్ బాసిజం లేకుండా చూడాలని, మాతృశాఖ ద్వారా విధులు నిర్వర్తించే విధంగా చేయాలని, జీతాలు చెల్లించేందుకు డీడీఓగా మండలస్థాయి అధికారిని లేదా మాతృశాఖ అధికారికి అప్పగించాలన్నారు. జీఎస్‌డబ్ల్యూ ఉద్యోగుల ప్రొబేషన్ డిక్లరేషన్ 9 నెలలు ఆలస్యంగా జరిగినందున ఆ కాలానికి అరియర్స్ చెల్లించాలని, 2 సంవత్సరాల ప్రొబేషన్ కాలానికి ఇతర ఉద్యోగులకు ఇచ్చిన విధంగా నోషనల్ ఇంక్రిమెంట్లు చెల్లించాలని, ఎర్న్‌డ్ లీవ్స్ ఎన్‌క్యాష్‌మెంట్ చేసుకునే అవకాశం కల్పించాలని, సీఎస్‌డబ్ల్యూఎస్ ఉద్యోగుల రేషనలైజేషన్ అంశాన్ని జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో చర్చించి సమస్యలను పరిష్కరించాలని మంత్రికు విన్నవించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అనీల్, ప్రధాన కార్యదర్శి రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధనుంజయ, ఉపాధ్యక్షులు అశోక్, కోశాధికారి బాలరాజు, అదనపు ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, కార్యదర్శులు లక్ష్మణ్, సతీష్, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## మృతి చెందిన స్నేహితుని కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సాయం

**బత్తలపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



స్నేహితుని భార్యకు నగదును అందజేస్తున్న మిత్రులు

తమతో పాటు విద్యను అభ్యసించిన స్నేహితుడు అనారోగ్యంతో మృతి చెందడంతో స్నేహితులు ఆ కుటుంబానికి ఆపన్న హస్తము అందించారు. బత్తలపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో 2000 సంవత్సరంలో తమతో పాటు విద్యను అభ్యసించిన ఉమా మహేష్ పది రోజుల కిందట హార్ట్ ఎటాక్ తో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు చిరంజీవి, వెంకటరమణ, రంగ నాయుడు, రవికుమార్, నారాయణస్వామి, నారాయణస్వామి, దాదావలి, నాగేష్, బోయపాటి రాములు తమ వంతు సహాయంగా రూ 50000 ఉమా మహేష్ భార్య రాణిని స్వగృహంలో కలిసి అందజేశారు. తమ తోటి మిత్రుడు అర్ధాంతరంగా చనిపోవడం తమకు ఎంత బాధ కలిగించిందని, వారిబాధ తమబాధగా గుర్తెరిగి, తమకు తోచినంత సహాయం అందించినట్లు తెలిపారు. ఈసందర్భంగా మృతునిభార్య వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## చిన్నారులతో కలసి మహిళ మిస్సింగ్ చేదించిన పోలీసులు

**బత్తలపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



తప్పిపోయిన పిల్లలను తల్లితో పోలీసులు

కుటుంబ కలహాలతో తన ముగ్గురు చిన్నారులతో మహిళ కనిపించకుండా పోవడంతో జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాలతో బత్తలపల్లి పోలీసులు చేదించారు. బత్తలపల్లి మండలం సూర్యచంద్రపురం గ్రామానికి చెందిన కుళ్లాయప్ప,సాకే గంగాభవాని భార్యాభర్తలు వీరి మధ్య గొడవల కారణంగా తన ముగ్గురు బిడ్డలతో ఇంటి నుండి వెళ్లిపోయింది. విషయాన్ని 100 డయల్ కు సమాచారం అందించడంతో స్పందించిన శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న వెంటనే వీరి ఆచూకీ తెలుసుకోవాలని పోలీసులను ఆదేశించడంతో ముమ్మరంగా బస్టాండు, రైల్వే స్టేషన్లు ప్రధాన కూడల్లో గాలించారు. బత్తలపల్లి సిఐ ప్రభాకర్,ఎస్ఐ సోమశేఖర్ పర్యవేక్షణలో ఏఎస్ఐ విజయ్ కుమార్,కానిస్టేబుల్ గోపాల్‌ను ముమ్మరంగా గాలించారు. మహిళ కుటుంబ సభ్యులతో సమాచారాన్ని సేకరించి పుట్టినిల్లు అయిన యల్లనూరు మండలంలోని చిలమకూరు గ్రామానికి వెళ్లి గాలింపు చర్యలు చేపట్టగా పులివెందులలోని మేనత్త బంధువుల ఇంటిలో ఉన్నారని తెలుసుకొని అక్కడికి వెళ్లి తప్పిపోయిన తల్లి,ముగ్గురు బిడ్డలను బత్తలపల్లి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మిస్సింగ్ కేసు ఫిర్యాదు అందిన ఆరు గంటలలోపే కేసును చేదించిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ రత్న అభినందిస్తూ రివార్డులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులు ఇచ్చిన ఫిర్యాదు పై విచారించి తగిన సమయంలోనే బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని చేదించే విధంగా పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## గుత్తిలో పోస్టర్లు విడుదల



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**గుత్తి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ఎంఆర్‌పిఎస్, ఎంఇఎఫ్ ఆధ్వర్యంలో గుత్తి ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో లక్ష డప్పులు వేల గొంతులు పోస్టర్లను ఆదివారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఎఫ్ జాతీయ నాయకుడు బండారు శంకర్, ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు రమేష్, నాగభూషణ, టీచర్ నాగరాజు, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు సునీత, బోయగడ్డ రాముడు, కొత్తపేట సూరీ, బేతాపల్లి జయరాముడు, మధు, సుబ్బారాయుడు, అంజి, తొండపాడు రంగయ్య, జయన్న, పాల్గొన్నారు.

## కెంచమాంబ దేవి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



విశేష పూజల్లో పాల్గొన్న దృశ్యం

**అమరాపురం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

మండల పరిధిలో ఉదుగూరు గ్రామంలో వెలసిన కుంచిటిగ సోమేనహళ్ళి జానకల్లు గోత్రానికి చెందిన ఆరాధ్య దైవం శ్రీ కెంచమాంబ దేవి పెద్ద జాత్ర ఉత్సవాలలో ఆదివారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు చంద్రశేఖర్ గౌడ్, ప్రకాష్, సిద్దేశ్వర గౌడ్, శివకుమార్ ,పుటేగౌడ్ తదితరులు మాజీ ఎమ్మెల్సీని శాలువాతో సన్మానంచేశారు.. ఈ సందర్భంగా కెంచామాంబ దేవికి విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మాజీ జెడ్పిటిసి నరసింహా మూర్తి, టిడిపి మండల కన్వీనర్ గణేష్ , టిడిపి నాయకులు రఘు, దాసరి రవి, డీలర్ బంగారుపాళ్యం తిప్పేస్వామి తదితరులు ఈ సందర్భంగాదేవాలయ ప్రాంగణంలో ఆలయ నిర్వాహకులు విచ్చేసిన ప్రముఖులను సన్మానం చేశారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కెంచమాంబ సేవా సమితి సభ్యులు సిద్ధేశ్వర్ గౌడ్, గోవర్ధన్, మూర్ఖండ్నప్ప శివకుమార్, బిఎస్ వీర లింగప్ప, చంద్రశేఖర్ గౌడ్, ప్రకాష్ ,జి కుమార్, వీరలింగప్ప, బి శివకుమార్, లింగరాజు, హనుమంతరాయప్ప, ఆనంద్, వీరేష్, తిప్పేస్వామి, శివన్న, సదాశివ, తదితరులు పాల్గొన్నారు. నేడు సోమవారం జల దినోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు, ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో గ్రామ యువకులు సామాజిక నాటక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

## టిడిపిలో చేరిన వివిధ పార్టీల నాయకులు

**అమరాపురం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీలో చేరిన దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్సీ మడకశిర నియోజకవర్గ ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామి సమక్షంలో హేమావతి పంచాయతీకి చెందిన గుణహళ్లి గ్రామంలోని కాంగ్రెస్ వైకాపా నాయకులు తెలుగుదేశం పార్టీలో ఆదివారం చేరారు. హేమావతి పంచాయతీ గుణహళ్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ హనుమంతరాయప్ప, ఎం ఆర్ తిప్పేస్వామి, హనుమంతరాయ, మారే గౌడ్,: పాల్లెదర్ హనుమంతరాయప్ప, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి కృష్ణమూర్తి, ఈరన్న, వీరాపురం గ్రామానికి చెందిన వైకాపా నాయకులు చెన్నప్ప, హరీష్ తదితరులు మాజీ ఎమ్మెల్యే సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు వీరికి పసుపు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపికార్యదర్శిశ్రీనివాస్ మూర్తి, మండల టిడిపి కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జయకుమార్, నియోజకవర్గ టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు రామచంద్రప్ప, డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు, ప్రసాద్, కేఎన్ఎం శివకుమార్ , మాజీ సర్పంచ్ కుమార్ స్వామి, దయానంద్,దాదు, రాష్ట్ర దాసరి సంఘం సభ్యులు రవి, నాగోనపల్లి మంజునాథ్, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, స్టూడియో హనుమంతు, చన్నప్ప, క్లస్టర్ ఇంచార్జిలు కృష్ణమూర్తి, రవి, పట్టణ టిడిపి అధ్యక్షుడు నాగరాజు, తమ్మరాయప్ప, ఉప్పార్లపల్లి శివకుమార్, పరమేష్ డీలర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగువర్గాల క్రీడాకారులకు ప్రాధాన్యత కల్పించండి

శాప్ చైర్మన్ రవి నాయుడుకు బీసీ సెల్ అధ్యక్షులు ముసుగు శ్రీనివాసులు విజ్ఞప్తి.


**తాడిమర్రి ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త)**

క్రీడలలో మంచి ప్రతిభ ఉన్నా ఆర్థిక సమస్యల వల్ల ముందుకు వెళ్లలేని నిరుపేద క్రీడాకారులను గుర్తించి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించి వారిని ఉన్నత స్థానాల్లో నిలబెట్టేలా చర్యలు చేపట్టాలనిశాప్ చైర్మన్ రవి నాయుడుకు ధర్మవరం బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం అనంతపురం జిల్లాలో పర్యటించినశాప్ చైర్మన్ రవి నాయుడును బీసీ సెల్ అధ్యక్షులు ముసుగు శ్రీనివాసులు బాల్ బ్యాడ్మింటన్‌లో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన మండల పావని కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ముసుగు శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలన్న ఉద్దేశంతో సమర్థుడైన రవి నాయుడుని శాప్ చైర్మన్ గా ఎంపిక చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఆయన నేతృత్వంలో నిరుపేద క్రీడాకారులకు సరైన గౌరవం దక్కుతుందని ఆశిస్తున్నామని అన్నారు. సమస్యలను సావధానంగా విన్న శాప్ చైర్మన్ క్రీడలలో ప్రతిభ కనబరుస్తున్న ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్య ఇవ్వడం జరుగుతుందని హామీ ఇచ్చారని అన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖలో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించండి

- విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు విన్నవించిన మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్

**ఉరవకొండ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

వైద్య ఆరోగ్యశాఖలో నెలకొన్న వివిధ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు తెలుగునాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బి.కోదండరామిరెడ్డి విన్నవించారు. రాష్ట్ర సచివాలయంలో శనివారం ఆయన మంత్రికు వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేసి అనంతపురంలో త్వరలో జరుపనున్న తెలుగునాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్, టీఎన్టీయూసీ కార్యకర్తల ఉమ్మడి జిల్లా సమావేశానికి రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా బి.కోదండరామిరెడ్డి మాట్లాడుతూ ఎఫ్‌ఆర్ఎస్ విధానానికి స్వస్తి చెప్పి ఉద్యోగులకు మానసిక ఒత్తిడి తగ్గించాలని, రెండు దశాబ్దాలు పనిచేసిన తరువాత మరణించిన కాంట్రాక్టు హెల్త్ అసిస్టెంట్ల కుటుంబాలను ఆదుకోవాలని, వైద్య ఆరోగ్యశాఖ కూడా ఎమర్జెన్సీ శాఖ కాబట్టి పోలీసులకు ఇచ్చినట్లే సరెండర్ లీవులు తమకు మంజూరు చేయాలని మంత్రికు విన్నవించినట్లు ఆయన వివరించారు.

# సూర్యనారాయణస్వామి ఆలయంలో నేటి నుంచి రథసప్తమి వేడుకలు

- నేడు గోపూజ, కలశ ప్రతిష్టాపన, హోమాలు, అష్టావధాన సేవలు
- 4న ఛాయా ఉషా సమేత సూర్యనారాయణస్వామి కళ్యాణ మహోత్సవం







సూర్యనారాయణస్వామి ఆలయంలో కలశ ప్రతిష్టాపన నిర్వహించిన దృశ్యం, సూర్యనారాయణస్వామి మూలవిరాట్, రామలింగేశ్వరస్వామి మూలవిరాట్ దృశ్యం

**ఉరవకొండ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

చోళరాజుల కాలం 13వ శతాబ్దంలో నిర్మితమైన, రాష్ట్రంలోనే 2వదిగా, దక్షిణ భారతదేశంలో 3వదిగా ప్రసిద్ధి చెందిన ఉరవకొండ మండల పరిధిలోని బూదగవి గ్రామంలో వెలసిన సూర్యనారాయణస్వామి ఆలయంలో క్రోధినామ సంవత్సరం మాఘ శుద్ధ రథసప్తమి పర్వదిన వేడుకలు నేటి నుంచి (సోమవారం) ప్రారంభం కానున్నాయి. ఈ సారి దేవాదాయశాఖ ప్రమేయం లేకుండా ఆలయ కమిటీ, గ్రామస్థులచే ఉత్సవాలను అంత్యంత వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా నుండే కాకుండా ఆంధ్ర, తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల నుండి పెద్దఎత్తున తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా బారికేడ్లు ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా సోమవారం కలశస్థాపన, మహాగణపతి, నవగ్రహ, మృత్యుంజయ మూలమంత్ర హోమాలు జరుగనున్నాయి. మంగళవారం రథసప్తమి ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు షోఢశోపచార పూజ, ఈశ్వరునికి పంచామృతాభిషేకం, అష్టోత్తర శత క్షీర కుంభాభిషేకం, సూర్యునికి మహాసౌరపూర్వక అరుణ రుద్రాభిషేకం, మహామంగళ హారతి, ఛాయాఉష సమేత సూర్యనారాయణస్వామివార్ల కళ్యాణ మహోత్సవం జరుగునుంది. అనంతరం మహాగణపతి, నవగ్రహ, మృత్యుంజయ, అయుష్య, రుద్రస్వాహాకార, మహాసౌర పూర్వక, అరుణ, దుర్గా హోమాలు జరుగనున్నాయి.

**ఆలయ విశిష్టత :** ప్రపంచంలోనే దక్షిణాభిముఖముగా ఉన్న ఏకైక సూర్యదేవాలయముగా చరిత్రకారులు చెబుతున్న ఈ ఆలయం ఎంతో విశిష్టమైనదని చెబుతారు. శాస్త్ర ప్రమాణముగా దక్షిణ దిక్కు అధిపతి అయిన తన కుమారుడు యమదేవుడు కావున ఈ దేవాలయంలో పూజా, యజ్ఞ సూర్యనమస్కారములు చేసినా లేదా చేయించినా అపమృత్యుభయము తొలగిపోయి సర్వరోగములు నయమవడం జరుగుతుందని చెబుతారు. సూర్య భగవానుడు దక్షిణ దిక్పాలకుడైన తన కుమారుడు యమధర్మరాజును చూచుచున్నందున శ్రీ సూర్యనారాయణుని ఆరాధన చేసినట్లైతే స్వామి కృప వలన ఆరోగ్యము, ఐశ్వర్యము విజయము లభిస్తాయని ప్రతీతి. అంతే కాకుండా ఇక్కడి దేవాలయంలో సూర్యనారాయణస్వామికి తన ముఖ్య శిష్యుడైన రామావధూత హనుమంతుడు సాష్టాంగ నమస్కారం చేస్తూ కనిపిస్తుండటం మరో విశేషంగా చెప్పాలి. ప్రపంచ దేశాలకు కలియుగ దైవంగా కొలవబడిన సత్యసాయి బాబా ఉరవకొండలో విద్యాభ్యాసం కొనసాగిస్తున్న సమయంలో ఈ దేవాలయానికి ప్రతినిత్యం వచ్చి తన స్వహస్తాలతో అభిషేకాలు, అర్చనలు చేసే వారని చెబుతారు.

**రథసప్తమి ప్రాముఖ్యత :** రథసప్తమి అంటే సూర్యున్ని ఆరాధించే పండుగ. సూర్యనారాయణుడు తన రథమును ఉత్తర దిక్కుగా పయనించే రోజుకు గుర్తుగా మహాభారత కాలము నుండి రథసప్తమి పండుగను జరుపుకుంటున్నట్లు చారిత్రక ఆధారములు వున్నాయని ప్రతీతి. రథజసప్తమి రోజు ముఖ్యంగా చేసే విధులలో మాఘస్నానం, సూర్యనమస్కారములు, అరుణ పారాయణం, హోమము, ధానము, ధర్మము చేయుట వలన 7 జన్మములలో చేసిన పాపములు తొలగుతాయని శాస్త్ర గంథ్రాలైన మదనరత్నము, ధర్మసింధు, నిర్ణయామృతము వంటి మహా గ్రంజములలో చెప్పబడిందని చెబుతారు. రథసప్తమి తిదిరోజున అరుణ మహాసౌర హోమము, సూర్యనరమస్కారము చేయించినా, ఎర్రని వస్త్రములు, గోధుమలు గురువుకుగాని, బ్రాహ్మణునికిగాని దానమిచ్చిన సూర్యుని పరిపూర్ణ అనుగ్రహము పొంది ఆయురారోగ్యములు పొంది సంతానాభివృభివృద్ధి, రాజయోగము కలిగి సర్వత్ర విజయము పొందురని శ్రీకృష్ణుడు ధర్మరాజుకు ఉపదేశించినట్టుగా భవిష్యోత్తర పురాణము నందు చెప్పబడింది.

## లక్ష డప్పులు వేల గొంతుకలు పోస్టర్లు విడుదల చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**పెనుకొండ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



పోస్టర్లు విడుదల చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

హైదరాబాదులో ఈనెల 7వ తేదీన జరిగే లక్ష డప్పులు వేల గొంతులు సభ పోస్టర్లను ఎమ్మార్పీఎస్ నాయకులు విడుదల చేశారు పట్టణంలో అంబేద్కర్ సర్కిల్లో ఆదివారం నాడు పోస్టర్లను విడుదల చేశారు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గోపీనాథ్ (ఆస్ట్రేలియా) మాట్లాడుతూ చలో హైదరాబాద్ కు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు గ్రామ గ్రామాల నుండి స్వచ్ఛందంగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ ఎంఈఎఫ్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి



నూతన వధూవరులతో మాజీ ఎంఎల్సీ గుండుమల

**గుడిబండ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని చిగతుర్పి గ్రామ పంచాయతీలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న అజయ్ కుమార్ వివాహం రొళ్ళ మండల కేంద్రంలోని లక్ష్మీ ప్యాలెస్ కళ్యాణమండపంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీఎంఎల్సీ,మడకశిర తెలుగుదేశంపార్టీ ఇంచార్జీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్,బాలేపల్లి రాజు, సీనియర్ పాత్రికేయులు కాపు రామాంజనేయులు, షబ్బీర్, రంగనాథ్,శివన్న, శివరాజ్, ఎంపిడిఓ నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి కార్పోరేషన్ రుణాలను పెంచాలి

**గుత్తి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



సిపిఐ నాయకులు మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో 80 వేలకు పైగా జనాభా వున్నప్పటికీ కేవలం 56 మందికి మాత్రమే బిసి కార్పోరేషన్ ద్వారా రుణాలు కేటాయించడం దారుణమని సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి ఆరోపించారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ లబ్దిదారుల సంఖ్య 500కు పెంచాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం కేటాయిస్తూ 5 లక్షల రూపాయలు ప్రభుత్వం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బైకుర్యాలీని విజయవంతం చేయండి

**గుంతకల్లు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

ఈ నెల 18న ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా నిర్వహించనున్న భారీ బైకు ర్యాలీని విజయవంతం చేయాలని బిజెవైఎం జిల్లా అధ్యక్షులు మంజుల వెంకటేష్ పిలుపునిచ్చారు. ర్యాలీకి సంబంధించిన గోడపత్రికలను హైదరాబాద్‌లోని చికోటి ప్రవీణ్ ఫామ్‌హౌస్‌లో ఆయన చేతుల మీదుగా అదివారం విడుదల చేశారు. ఈ ర్యాలీలో చికోటి ప్రవీణ్ పాల్గొంటున్నట్లు తెలిపారు. యువతీ యువకులు హిందూ బంధువులు వేలాదిగా తరలిరావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొండ్ల కేశవ, పురుషోత్తం, లింగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రికలు విడుదల చేస్తున్న దృశ్యం

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- హాజరైన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

**అగళి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



హాజరైన ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు

అగళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008-09 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. దశాబ్దాల అనంతరం పూర్వ విద్యార్థులు కలుసుకోవడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు అన్నారు. ఒకరికొకరు ఆలింగనం చేసుకోవడంతోపాటు పాఠశాలలో తాము చదువుతున్న రోజుల్లో జరిగిన చిలిపి పనులను నెమరు వేసుకున్నారు. పాత జ్ఞాపకాలు బాగా చదివి విద్యార్థుల గురించి ఆకతాయిలను గురించి ఒకరికొకరు ఆప్యాయంగా మాట్లాడుకుంటూ ఆహ్లాదంగా ఒకరోజు కాలాన్ని వెల్లదీశారు. ఏది ఏమైనా విద్యార్థి దశ గొప్పదని, ఇప్పుడు వివిధ హోదాల్లో ఉండి పెళ్లిళ్లు చేసుకుని బాధ్యతగా ఉన్నామని, అదే విద్యార్థి దశలో అయితే బాధ్యత లేక స్వతంత్ర ంగా వ్యవహరించేవారిమని, విద్యార్థి దశను జ్ఞాపకం చేసుకుంటే ఎంతో ఉత్సాహం కలుగుతుందని, మానవుల జీవితాల్లో విద్యార్థి దశ గొప్పదని, ఒకరికొకరు చర్చించుకున్నారు. ఏం చేస్తున్నారు. ఎలా ఉ న్నారు, ఏ ఉద్యోగంలో ఉన్నారు, పెళ్లి జరిగిందా, పిల్లలు ఎంత మంది ఏం చదువుతున్నారు అనే ప్రశ్నలతో ఒకరికొకరు చర్చించుకున్నారు. గురువులను ఘనంగా గౌరవించడంతోపాటు సన్మానించారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, మల్లప్ప, శివకుమార్, తిమ్మప్ప, మాధవి లత, గాయత్రి, నాగమణి, ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.



ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న దృశ్యం

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి తహశీల్దారు కరుణాకర్



తహశీల్దారు కరుణాకర్

**గుడిబండ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:**

ప్రతి సోమవారం మండల తహశీల్దారు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమంలో మండల అధికారులు హాజరు అవుతారని కావున మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. అలాగే మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు హాజరు కావాలని తెలిపారు.

## మెడికల్ ఆఫీసర్‌ను సన్మానించిన కొండాపురం వైద్య ఉద్యోగులు

**గోరంట్ల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



డాక్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మండలంలోని కొండాపురం గ్రామంలో వున్న ప్రభుత్వా సుపత్రిలో మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మాధవిని వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న తోటి ఉద్యోగులు ఆదివారం ఘనంగా సన్మానించారు. డాక్టర్ మాధవి విధి నిర్వహణలో మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారని రిపబ్లిక్‌డే సందర్భంగా బెస్ట్ డాక్టర్ అవార్డు వచ్చిన నేపథ్యంలో ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ఏపిఎన్‌జిఓ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి, ఎంపిహెచ్‌సిఓ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో డాక్టర్ మాధవిని శాలువాలు, పూలమాలలు, మెమొంటోలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ప్రమీల, నూర్జహాన్, భ్రమరాంబ, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

05ATP02_05ATP02.qxd 02-02-2025 PM 11:22 Page 1



# భక్తులతో పోటెత్తిన అశ్వత్థక్షేత్రం



శ్రీఅశ్వత్థనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

**పెద్దపప్పూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

పెద్దపప్పూరు మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పవిత్రపుణ్యక్షేత్రం అశ్వత్థం మాఘమాసం మొదటి ఆదివారం సందర్భంగా భక్తులతో పోటెత్తింది. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ముందుగా ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్నానఘట్టాలతో పాటు పెన్నానదిలో మాఘస్నానాలు ఆచరించి ఆలయం ఆవరణలో స్వామివారి నైవేద్యం వండి స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బారికేడ్లు, చలువపందిళ్లు, ప్రత్యేక తాగునీటి వసతి ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ ఇఒ సుబ్రమణ్యం, సిబ్బంది గుర్రప్ప, అరుణ్, కాశీ, నిర్వాహకులు చంద్రమోహన్‌రెడ్డి, వెన్నపూస మల్లికార్జునరెడ్డి, వాసు, శ్రీనివాస్‌రెడ్డి, రామాంజుల్‌రెడ్డి, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. తాడిపత్రి ఆర్టీసి అధికారులు తిరుణాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీసులు నడిపారు. పలువురు స్వచ్ఛంధ సంస్థలవారు భక్తులకు తాగునీరు, అన్నదాన కార్యక్రమాలను విరివిగా చేపట్టారు. ఆలయం ఆవరణలో గాజుల అంగళ్లు, దేవతామూర్తుల ఫోటోల అంగళ్లు, మిఠాయి దుకాణాలు, చెరుకు అంగళ్లు, జెయింట్‌వీల్, తదితరవి భక్తులతో కిక్కిరిసిపోయాయి. తిరుణాలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# ఎస్సీ వర్గీకరణ లక్ష్య సాధనలో భాగంకండి

**- ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్ నాయకులు**



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 2, ప్రభాత్తవార్త**

ఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధనలో భాగంగా ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు, వేల గొంతులు, కార్యక్రమం జయప్రదం చేయడానికి మండలం నుండి ఎమ్మార్పీ, ఎం ఈ ఎఫ్ సభ్యులు అధిక సంఖ్యలో తరలిరావాలని నాయకులు తెలిపారు. ఆదివారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్ల పై చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనకై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప కులు మాదిగ జాతి ముద్దుబిడ్డ మందకృష్ణ మూడు దశాబ్దాలుగా అలుపెరుగని పోరాటం చేసి వర్గీకరణ సాధించడానికి లక్ష డప్పులు, వేలగొంతులు అనే సాంస్క ృతిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత ప్రతి మాదిగ బిడ్డ పైన ఉందన్నారు. కనుక అందరూ అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. ప్రధానంగా హైదరాబాదు సభకు వచ్చే మాదిగలు తప్పనిసరిగా డప్పు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, అంజనప్ప, భావన్న, కిష్టప్ప, నర్సింలు, లక్ష్మీపతి, ఆనంద్ ఎం ,ఈ, ఎఫ్, నాయకులు, నరసింహులు, రమణ, అక్కులప్పతోపాటు కళాకారుల సంగం యువ నాయకుడు, డాక్టర్ రామ్మోహన్, మాదిగజాతి యువకులు పాల్గొన్నారు.

# తంగుటూరు వారి వివాహానికి హాజరైన జె.సి



వధూవరులను ఆశీర్వదిస్తున్న జెసి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



భోజనం వడ్డిస్తున్న జెసి

తాడిపత్రి పట్టణంలోని ప్రముఖ జ్యువెలరీషాపు యజమాని తంగుటూరు కృష్ణమోహన్ కుమార్తె వివాహానికి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పట్టణ సమీపంలోని బొజ్జయ్య కళ్యాణ పండపంలో జరిగిన వివాహ వేడుకకు జె.సి ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులైన ఇంద్రాణి, సుజన్‌లను ఆశీర్వదించారు. అనంతరం పలువురికి ఆయన స్వయంగా భోజనం వడ్డించారు. ఈ వివాహ వేడుకలో జె.సితో పాటు మాజీమంత్రి జె.సి దివాకర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు అంకాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, భోగతి బ్రహ్మానందరెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధి కారకులకు సత్కారం



ఉపాధ్యాయుడు రవికుమార్‌ను సత్కరిస్తున్న దృశ్యం

**యాడికి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం 1981-82 విద్యా సంవత్సరంలో 10వతరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా రాయల చారిటబుల్ ట్రస్ట్ రాయలచెరువు నిర్వాహకులు పసల శ్రీధర్, సోదరుడు ఉపాధ్యాయులు రవికుమార్‌ను శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించారు. పాఠశాల మౌళిక వసతులు, అభివృద్ధికి తమ వంతుగా ఆర్థికనచేయూత అందించనున్నట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించబోతున్న రవికుమార్‌ను ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

# సంపద సృష్టి తర్వాతనే సూపర్ సిక్స్ పథకాలు అనే చంద్రబాబు మాటలు ఏరు దాటాక తెప్ప తగలేసినట్లుంది

**- పేద విద్యార్థులు చదువుకోవడం చంద్రబాబుకి ఇష్టం లేదు.**

**- 5న "ఫీజు పోరు" జయప్రదం చేయండి**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 02 ప్రభాతవార్త**

అధికారంలోకి వచ్చేందుకు ఎన్నికలకు ముందు కాకమ్మ కథలు చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయకుండా కట్టుకథలు చెబుతున్నారని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే వైసీపీ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5న చేపట్టబోయే "ఫీజు ఫోరు" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఆదివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో "ఫీజు ఫోరు"కు సంబంధించిన పోస్టర్లను తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గారు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత చదువుల కోసం జగనన్న ప్రభుత్వం పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ పథకం ద్వారా అండగా నిలిచింది. 2014-19 వరకు ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని చంద్రబాబు ప్రభుత్వం తూట్లు పొడిచింది. ఈరోజు మళ్లీ అదే ఎజెండాగా చంద్రబాబు కొనసాగిస్తున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకుండా అడ్డుకుంటున్నారు. 3800 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అప్పటిదాకా ఉద్యమాలు చేస్తూ పేద విద్యార్థులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. "ఫీజు పోరు" తో ప్రభుత్వ మెడలు వంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నీరు గంటి నారాయణరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు మాదన్న యాదవ్, నాగరాజు, లింగారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, అమర్, సుధీర్ రెడ్డి, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

# పట్టపగలే ఇంట్లోకి చొరబడ్డ దొంగలు

**రూ. 2.5 లక్షల నగదు అపహరణ**

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 2, ప్రభాత్తవార్త**



నగదు దాచిన కబోర్డ్

మండల పరిధిలోని గౌనిపల్లిలో సోమశేఖర్ రెడ్డి ఇంటిలో పట్టపగలే దొంగలు చొరబడి రూ 2.5 లక్షల నగదు దోచుకు వెళ్లారు. ఇందుకు సంబంధించి బాధితుడు తెలిపిన వివరాల మేరకు... ఓ శుభకార్యం నిమిత్తం కుటుంబ సభ్యులతో ఎర్రదొడ్డికి వెళ్లాను అన్నారు. శుభకార్యం ముగించుకుని ఇంటికి రాగా అప్పటికే ఇంటికి తలుపులు తెరచి ఉండడాన్ని చూసి ఆందోళనకు గురయ్యమన్నారు. ఇంటిలోకి వెళ్లి చూడగా నగదు దాచిన కబోర్డ్ తలుపులు తెరచి ఉండడంతో నిర్గాంత పోయాను అన్నారు. కబోర్డ్ లో వెతకగా అందులో ఉన్న నగదు రూ. 2.5 లక్షలు కనిపించలేదన్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించాను అన్నారు. ఇంటి పని కోసం పోగు చేసుకున్న రూ 2.5 లక్షల నగదు దాచుకున్నట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మండలంలో వరుస దొంగతనాలు పోలీసులకు సవాల్ గా మారాయి.

# పేదలకు మాటలు పెద్దలకు మూటలే

**ఇదే కేంద్ర బడ్జెట్: కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నరసింహులు.**

**గోరంట్ల ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నరసింహులు

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు మాటలు పెద్దలకు మూటలు అనే తరహాలో ప్రవేశపెట్టారని పెనుగొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పాలసముద్రం బాయ్ నరసింహులు విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న దేశ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో దేశ ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదు దేశ ప్రధాన సమస్యలైనా నిరుద్యోగం అధిక ధరలు రైతులకు గిట్టుబాటు ధర రైతుల రుణమాఫీ ఉపాధి హామీ పథకం తదితర ప్రధాన సమస్యలకు ఈ బడ్జెట్లో ఎలాంటి పరిష్కారము చూపలేదు మన రూపాయి విలువ తీవ్రంగా పతనమవుతున్నది కేవలం బిజెపి మరియు ఎన్డీఏ అనుకూల కార్పోరేట్ సంస్థలకు లబ్ధి చేకూర్చడానికి వాటి షేర్ మార్కెట్ విలువ పెంచడానికి మరియు స్థిరీకరించడానికి ఈ బడ్జెట్లో అధిక ప్రాధాన్యత ఇచ్చారు .కేవలం అంబానీఆదాని మరియు బీహార్ రాష్ట్ర ఎన్నికల ను దృష్టిలో ఉంచుకొని ఈ బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది ఇక మన రాష్ట్రానికి సంబంధించి విభజన పెండింగ్ ప్రాజెక్టులు అయిన ప్రత్యేక హోదా పోలవరానికి అత్యధిక నిధులు విశాఖ ఉక్కు కు సొంత గనులు కడప స్టీల్ ప్లాంట్ కర్మాగార నిర్మాణం దిగరాజపట్నం ఓడరేవు తదితరాంశాల కు ఈ బడ్జెట్లో ఎక్కడ నిధులు కేటాయించలేదు మన రాష్ట్ర ఎంపీల దయాదాక్షిణాలపై ఆధారపడి నడుస్తున్న కేంద్ర ప్రభుత్వంలో మనకు మన రాష్ట్రానికి జరిగిన అవమానం చాలా సిగ్గుచేటు. కావున చంద్రబాబు నాయుడు గారు మరియు కూటమి పెద్దలు వెంటనే స్పందించి ఆంధ్రప్రదేశ్ కు రావలసిన నిధులను ఈ బడ్జెట్లో రాబట్టవలసిందిగా పెను కొండ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నమన్నారు.

# వివాహ వేడుకలకు హాజరైన రమేష్‌రెడ్డి



వేడుకలో పాల్గొన్న రమేష్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని సత్యసాయిఫంక్షన్‌హాల్, బొజ్జయ్య కళ్యాణమండపంలో ఆదివారం జరిగిన వివాహ వేడుకలకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియచేశారు. అలాగే రమేష్‌రెడ్డి కాలనీలో నిర్వహించిన కంటి వైద్యశిబిరంలో పాల్గొన్నారు. అదేవిధంగా నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గేదెకు సిజేరియన్ ఆపరేషన్

**- పశువైద్యాధికారి డాక్టర్ పద్మనాభం**



శస్త్ర చికిత్స అనంతరం తల్లి గేదె పిల్ల గేదెతో పశువైద్యాధికారులు

**శింగనమల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

అనంతపురం రూరల్ మండలం నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పప్పూరు చంద్రశేఖర్‌రెడ్డి అనే పాడి రైతుకు చెందిన గేదె ఈనెలేక గర్భం మెలికపడడి తీవ్ర ఇబ్బంది పడుతుంటే ఆందోళనకు గురైన రైతు వెంటనే సాయంత్రం 6 గంటలకు ప్రాంతీయ పశువైద్యశాల అనంతపురంకు తీసుకొచ్చారు. వైద్యులు పరీక్షించి దీనికి ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని, సహాయ సంచాలకులు డాక్టర్ పద్మనాభం వారికి తెలిపారు. వెంటనే దూడను గర్భం ద్వారా బయటికి తీయడం కష్టమని, సిజేరియన్ ఆపరేషన్ చేసి తీయాల్సి ఉంటుందని రైతుకు తెలిపారు. రైతు అంగీకరించడంతో డాక్టర్ పద్మనాభం సిజేరియన్ ఆపరేషన్ చేయడానికి తగిన ఏర్పాట్లు చేసుకుని రాత్రి 8 గంటలకు వాహనం లైట్ల వెలుగు, సెల్‌ఫోన్ లైట్ల వెలుగులో సిజేరియన్‌ఆపరేషన్ నిర్వహించి ప్రాణాంతక స్థితిలో ఉన్న దూడను బయటికి తీయడం జరిగింది. ఉమ్మనీరు తాగి ఉండటం వల్ల దూడను తలకిందులు చేసి ఉ మ్మనీరు బయటికి వచ్చేలా చేయడంతో దూడ ప్రాణాపాయం నుంచి బయట పడింది. డాక్టర్లు వెంటనే స్పందించి సిజేరియన్ ఆపరేషన్ నిర్వహించి ఇటీవలే లక్షకు కొనిన గేదెను, దూడను రెండింటిని బతికించినందుకు రైతు చంద్రశేఖర్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆపరేషన్ జరిగే సమయానికి రాత్రి 11 గంటలు అయింది. శస్త్ర చికిత్స పూర్తి అయిన వెంటనే తల్లిగేదె లేచి నిలబడి తన దూడను హక్కున చేర్చుకోవడంతో రైతు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ పద్మనాభం రైతుతో మాట్లాడుతూ.. 10 రోజులు గేదెను ఎలా జాగ్రత్తగా చూసుకోవాలో సూచనలు, సలహాలు తెలిపారు. ఈ శస్త్ర చికిత్స నిర్వహించడంలో అంబులెన్స్ డాక్టర్ మౌనిక, డాక్టర్ శారద, అసిస్టెంట్ ప్రవీణ్, శివ, జమ్మన్నలు పాల్గొన్నారు.

# మందకృష్ణమాదిగకు పద్మశ్రీ కేటాయించడం పట్ల సంబరాలు



కేక్ కట్ చేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

**అమడగూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగకు కేంద్రం పద్మశ్రీ కేటాయించడం పట్ల మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు యనమల గంగులప్ప ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మందకృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆయన చేసిన పోరాటాలు, త్యాగాలకు కృషికి గాను కేంద్రం ఈ అవార్డును ప్రకటించడం జరిగిందన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాదిగల ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు గూనివాండ్ల నాగేందర్, శ్రీసత్యసాయి జిల్లా ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు లాయర్ పలక ఆంజనేయులు, అధ్యక్షులు విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదిగల ఎంప్లాయిస్ ఫెడరేషన్ మండల కమిటీ అధ్యక్షునిగా కొమ్ము హరినాథ్, ఉపాధ్యక్షులుగా చినగానిపల్లి చారువారిల్లి నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా చినగానపల్లి టీచర్ బావయ్య, కార్యవర్గసభ్యులను నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సూరి, నరసింహులు, డైమండ్ అంజి, పెయింట్ రామాంజి, చిరు, గంగాధర్, దొడ్డప్ప, ఆదినారాయణ, లక్ష్మినారాయణ, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఉరకలేసిన ఉత్సాహం

**- వి.రన్ ఫర్ అనంతపురం కార్యక్రమానికి విశేష స్పందన**

**- వేలాదిగా పరుగుపందెంలో పాల్గొన్న విద్యార్థి, యువత**

**- విజేతలకు బహుమతులు అందజేసిన శాప్ చైర్మన్ రవినాయుడు, ఎంఎల్‌ఏ దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, అహుడా చైర్మన్ వరుణ్**

**- జిల్లాలో పచ్చదనం పెంచేందుకు ప్రతీకగా గ్రీన్ టీ షర్ట్**

**అనంతపురం న్యూటౌన్, జనవరి 2 ప్రభాతవార్త**

రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్)-యాంటీ నార్కోటిక్స్ పోలీస్ వవిభాగం ఈగల్, అహుడా వివైబ్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన వి రన్ ఫర్ అనంతపురం కార్యక్రమంలో విద్యార్థి, యువత ఉత్సాహం ఉరకలేసింది. కలెక్టరేట్ ఎదుట నుంచి ప్రారంభం అయిన 10 కే రన్, 5 కే రన్, 3 కే రన్ య ఉవత, విద్యార్థులు, క్రీడాకారులు, రైతులు, దివ్యాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ.. అనంతపురం వాసుల అభిమానుల అడ్డా అని, అనేక సామ్రాజ్యాల ఏలుబడి వల్ల ప్రత్యేక సాంస్కృతి సంప్రదాయాలకు నిలయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కాలేజీ ఎన్ఎస్ఎస్ అధికారి డా.కరుణ సుధాకర్, ఎస్వీయూ ఎన్ఎస్ఎస్, మీడియా కోఆర్డినేటర్ డా.పాకనాటి హరికృష్ణ, జిల్లా క్రీడ అధికారి ఉదయ్ భాస్కర్, డా.మహేంద్ర చౌదరి, హైదరాబాద్ చెఫ్స్ అధినేత సందీప్‌చౌదరి, అర్బన్ టెక్ తేజా రెడ్డి, తెలుగు యువత తానికొండ రంజిత్, బాల లోకేష్ యాదవ్, టీఎన్ఎస్ఎఫ్ బాలరాజు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మదర్‌థెరిసా ఉత్తమ సేవా రత్న అవార్డు అందుకున్న వైఎం బాష

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

అవార్డు అందుకుంటున్న దృశ్యం



తాడిపత్రి పట్టణానికి చెందిన హ్యూమన్‌రైట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా స్టేట్ ప్రెసిడెంట్ వైఎం బాషకు మదర్‌థెరిసా ఉత్తమ రత్న అవార్డు లభించింది. హైదరాబాద్‌లోని ఏఎస్‌రావు నగర్‌లో జరిగిన హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా జాతీయ కన్వీనర్, సెంట్రల్ పోలీసు అధికారి వెంకటరమణ చేతుల మీదుగా జాతీయ స్థాయిలో మదర్‌థెరిసా ఉత్తమ సేవా అవార్డును వైఎం బాషకు అందచేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు అయ్యప్ప, జాతీయ చైర్మన్, డైరెక్టర్ రాజా, తెలంగాణ ప్రెసిడెంట్ మోమిన్‌బాష, అన్ని రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గాయపడి వీరారెడ్డికి పరామర్శ



గాయపడిన వీరారెడ్డిని పరామర్శిస్తున్న దృశ్యం

**నంబులపూలకుంట, జనవరి 2 ప్రభాతవార్త**

ఎన్‌పికుంట మండలం, కమ్మగుట్ట పల్లి గ్రామానికి చెందిన వీరారెడ్డి ప్రమాదవశాత్తు గాయపడి ఆసుపత్రి నుంచి వచ్చి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అతనిని పరామర్శించిన మగ్బూల్ వైసీపీ రాష్ట్ర సి.ఈ.సి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే రాకన

**యల్లనూరు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

మండలంలోని చిలమకూరు వద్ద నూతన సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సోమవారం శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరవుతున్నట్లు టిడిపి నాయకులు జనార్ధన్‌రెడ్డి, ట్రాన్స్‌కో ఏఇ పద్మనాభరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు హాజరై విజయవంతం చేయాలని జనార్ధన్‌రెడ్డి కోరారు.

# పాముకాటుతో మహిళకు గాయాలు

**యాడికి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

మండలంలోని పెద్దపేట గ్రామానికి చెందిన నాగేంద్రమ్మ కూలి పనులకు వెళ్లి కుటుంబాన్ని పోషిస్తోంది. ఇప్పటిలాగే ఆదివారం జొన్నసొప్ప కూలి పనికి వెళ్లగా ప్రమాదశాత్తు అందులో వున్న పాము కాటువేసినట్లు స్థానికులు తెలిపారు. నాగేంద్రమ్మ నిత్యం ఉపాధి హామీ కూలి పనులకు వెళ్లేదని ఆ పనులు లేకపోవడంతో దినసరి కూలిగా ఆదివారం వెళ్లగా ఈ ప్రమాదం సంభవించినట్లు గ్రామస్తులు తెలిపారు. కాగా భర్త పక్షవాతంతో బాధపడుతున్నట్లు వారు తెలిపారు.

# 10వ తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

**- బిసి సంక్షేమశాఖ డిప్యూటి డైరెక్టర్ కుష్బూకొఠారి**

**- తాడిపత్రి డివిజన్ బిసి హాస్టల్ 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ-శిక్షణ తరగతులు**



విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందచేస్తున్న డిడి కుష్బూకొఠారి, దాత వార్త రిపోర్టర్ మల్లేష్



విద్యార్థులకు ప్రేరణ కలిగిస్తున్న క్రియేటర్ కృష్ణ

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బిసి సంక్షేమశాఖలోని హాస్టళ్లలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ-శిక్షణ తరగతుల్లో భాగంగా ఆదివారం తాడిపత్రి డివిజన్‌కు సంబంధించి తాడిపత్రి శివారులోని ఇంజనీరింగ్ కళాశాలలో ప్రేరణ- శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిసి సంక్షేమశాఖ డిప్యూటి డైరెక్టర్ కుష్బూకొఠారి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మార్చి 17వతేదీ నుండి 10వతరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నాయని అందువల్ల పరీక్షల సమయాన్ని వృధా చేయకుండా బాగా చదువుకోవాలని సూచించారు. పాఠ్యాంశాలను డివైజ్ చేస్తుండాలన్నారు. మేము ఖచ్చితంగా పాస్ అవుతామనే నమ్మకంతో వుండాలన్నారు. మంచి ఆలోచన వుండాలన్నారు. ఎవరి కోసమో కాకుండా మీకోసం మీరు కష్టపడాలన్నారు. మీ తల్లిదండ్రులకు చదువు బాగా తెలుసు కాబట్టి వారు కష్టపడి మిమ్మల్ని చదివిస్తున్నారన్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా చదువును మానుకోకూడదన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రతిరోజు పేపర్లు, పుస్తకాలు చదవడం వల్ల జనరల్ నాలెడ్జ్ పెరుగుతుందన్నారు. 10వ తరగతి తరువాత చవిదే చదువులు మీ జీవితానికి ఎంతో ఉపయోగపడుతాయన్నారు, విద్యార్థులను చదివించడం మా బాధ్యతన్నారు. ఏదైనా అనుకుంటే సాధించలేనిది ఏది లేదన్నారు. 10వ తరగతి ఫలితాలపైనే బిసిసంక్షేమశాఖామంత్రి, ప్రిన్సిపాల్ సెక్రటరీ, డైరెక్టర్, జిల్లా కలెక్టర్ సమీక్ష చేస్తున్నారన్నారు. విద్యార్థులు ఎప్పుడూ డ్రాప్ అవుట్ కాకూడదన్నారు. విద్యార్థులు అంతా వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. పరీక్షలు బాగా రాసి హాస్టల్స్ నుండి మంచి ఫలితాలతో బయటకు వెళ్లాలన్నారు. అనంతరం క్రియేటర్ కృష్ణ విద్యార్థులకు పరీక్షలపై వుండే భయాన్ని పోగెట్టేలా వారిని చైతన్యపరుస్తూ ప్రేరణ కలిగించారు. అలాగే గణితం, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులపై ఉపాధ్యాయులు శిక్షణ ఇచ్చారు. అనంతరం బిసి సంక్షేమశాఖ డిడి సొంత ఖర్చుతో విద్యార్థులకు అట్టలు, పెన్నులు, అనంతపురం వార్త రిపోర్టర్ మల్లేష్ తన సొంతఖర్చుతో 220 మంది విద్యార్థులకు 10 వేల రూపాయల విలువ చేసే కంబాక్స్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ రంగమ్మ, తాడిపత్రి ఎంఇఒ నాగరాజు, బిసి హాస్టల్స్ వార్డెన్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్, డివిజన్ పరిధిలోని వార్డెన్లు, సిబ్బంది, 10వతరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ రాష్ట్ర సి.ఈ.సి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి



పెద్ద ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న పూల శ్రీనివాసరెడ్డి వైసీపీ నాయకులు

**తనకల్లు, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

తనకల్లు మండలం, గుంజువారి పల్లి గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు మస్తాన్ రెడ్డి గారి అన్నగారు రమణా రెడ్డి పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించిన వైసిపి రాష్ట్ర సి.ఈ.సి సభ్యులు పూల శ్రీనివాస రెడ్డి మండల నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి సీనియర్ నాయకుడు వైసీపీలో మృతి చెందడం చాలా బాధాకరమని అలాంటివారు మన మధ్యన ఉండకపోవడం చాలా దురాదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,వైసిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

